అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 09 జనవరి 2024 పేజీలు : 04

గరం గరంగా అనంతపురం వైసీపీ రాజకీయం

జొన్నలగడ్డ పద్మావతి

డిఎస్పీ శ్రీనివాసమూర్తి

వై.విశ్వేశ్వర్‌రెడ్డి

వై.ప్రణయ్‌రెడ్డి

- 3వ జాబితాలో శింగనమల, ఉరవకొండలకు కొత్త ఇన్‌చార్జ్‌లు..?
- శింగనమలకు డిఎస్పీ శ్రీనివాసమూర్తి.. ఉరవకొండ వై.ప్రణయ్‌రెడ్డి..?

అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ అధిష్టాన వర్గం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తుండటంతో అనంత రాజకీయం రసవత్తరంగా మారింది. ఇప్పటికే రెండు వెలువడ్డాయి. పలువురు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్పు చేసిన విషయం తెలిసిందే. తాజాగా 3వ జాబితా మంగళవారం లేదా బుధవారం వెలువడే అవకాశం కనిపిస్తోంది. 3వ ఇన్‌చార్జ్‌ల జాబితాలో అనంతపురం జిల్లాలోని శింగనమల శింగనమల, ఉరవకొండ శాసన సభ నియోకవర్గాలు చోటు చేసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. శింగనమల నియోకవర్గానికి జొన్నలగడ్డ పద్మావతి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పద్మావతి భర్త ఆలూరు సాంబశివారెడ్డి రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులుగా ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వీరిద్దరు అత్యంత ఆప్తులు. రాష్ట్రప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాలు ఎక్కడున్నా పాల్గొంటుంటారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు సాంబశివారెడ్డి సీఎంకు అత్యంత విధేయతగా ఉంటూ పలు కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు సన్నాహాలు చేస్తుంటారు. అదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఆలూరు సాంబశివారెడ్డి చొరవను చూసి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వచ్చారని చెబుతూ వచ్చారు. అయితే పలు సర్వేల ఆధారంగా శింగనమల నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి బదులు కొత్తవారికి అవకాశం ఇస్తే వైసీపీ విజయం సునాయాసంగా ఉంటుందని, వైసీపీ అధిష్టాన వర్గం పలు సర్వేల ద్వారా ఓ నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాల సామాజిక వర్గానికి చెందిన వారు. ప్రస్తుత ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి వైసీపీ అభ్యర్థిగా చేస్తే బాగుంటుందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పలు సర్వేల ఆధారంగా ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సిట్టింగ్ ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతికి ఈ సారి ఎన్నికల్లో టికెట్టు ఇవ్వలేమని వైసీపీ అధిష్టాన వర్గం నచ్చజెప్పినప్పటికీ తమకే సీటు ఇవ్వాలని గట్టిగా కోరుతూ వస్తోంది. ఈ సమయంలో ఆలూరు సాంబశివారెడ్డి కూడా నియోజకవర్గానికి తాము చేసినసేవలను దృష్టిలో ఉంచుకుని తమకు మళ్లీ అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే వైసీపీ అధిష్టాన వర్గం చిత్తూరు జిల్లాలో డిఎస్పీగా పని చేసే శ్రీనివాసమూర్తి, బుక్కరాయ సముద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్లను పరిశీలిస్తున్నట్లు తాజా సమాచారం. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వీరిద్దరి పేర్లను పరిశీలిస్తూ.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించేందుకు కసరత్తు చేసినట్లు, 3వ జాబితాలో వీరి పేర్లు ఉండనున్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో డిఎస్పీగా పని చేసే శ్రీనివాసమూర్తి స్వగ్రామం పుట్లూరు మండలం కడవకల్లు అని, శ్రీనివాసమర్తి శింగనమలలో వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటు పుట్లూరు, అటు శింగనమల ప్రాంతాల్లో శ్రీనివాసమూర్తికి బంధువర్గం కూడా ఉన్నట్లు సమాచారం. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా శ్రీనివాసమూర్తి వచ్చే ఎన్నికల్లో శింగనమల నుంచిపోటీ చేసేందుకు ఆసక్తి చూపుతూ గత కొద్ది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి స్థానంలో శ్రీనివాస మూర్తిని ఇన్‌చార్జ్‌గా నియమించే అవకాశం ఎక్కువగా ఉందని వైసీపీ పార్టీ వర్గాల బోగట్ట. ఇదే సమయంలో బుక్కరాయ సముద్రం సమీపంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్ స్వగ్రామం కూడా శింగనమల అని తెలిసింది. డాక్టర్ కిరణ్‌కుమార్ కరోనా వైరస్ వ్యాప్తి చెందక ముందు నుంచి ఆసుపత్రి నిర్వహిస్తున్నాడని, కరోనా వైరస్ వ్యాప్తి చెందిన సమయంలో బుక్కరాయ సముద్రం, శింగనమలప్రాంత వాసులకు మంచి సర్వీసు అందించారన్న అభిప్రాయం కూడా పార్టీ దృష్టికి వెళ్లినట్లు తెలియవచ్చింది. శింగనమల సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వచ్చే ఎన్నికల్లో తమకే అవకాశం కల్పించాలని కోరుతున్నప్పటికీ శ్రీనివాసమూర్తి డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్లు తాజాగా పరిశీలనలో ఉండటం, ఇప్పటికే అధిష్టాన వర్గం ఓ నిర్ణయానికి వచ్చిందని 3వ జాబితాలో పేరు ఉంటుందని తెలుస్తోంది.

ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వై.ప్రణయ్‌రెడ్డి..? :

ఉరవకొండ వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో విశ్వేశ్వర్‌రెడ్డి తనదైన శైలిలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అసమ్మతి కార్యకలాపలు ఉన్నప్పటికీ తనదైన శైలిలో జనంలోకి వెళ్తున్నారు. గత ఎన్నికల్లో ఉరవకొండ సిట్టింగ్ ఎమ్మెల్యే, టిడిపి నేత పయ్యావుల కేశవ్ వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డిపై గెలుపొందారు. గత ఎన్నికల్లో ఉరవకొండ, హిందూపురం స్థానాల్లో మాత్రమే టిడిపి అభ్యర్థులు గెలవగా, జిల్లాలోని మిగత 12 అసెంబ్లీలు, రెండు లోక్ సభ స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు గెలిచారు. తాజారాజకీయాల పరిణామాల నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో వై.విశ్వేశ్వర్‌రెడ్డి బదులు ఆయన కుమారుడైన వై.ప్రణయ్‌రెడ్డిని బరిలో దింపితే ఎలా ఉంటుందన్న కోణంలో వైసీపీ అధిష్టాన వర్గం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు అయిన భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు బదులు వారి కుమారులను ఎన్నికల బరిలోకి దింపేందుకు యువకులను ప్రోత్సహించేందుకు వైసీపి అధిష్టాన వర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా నియమించింది. ఈ కోణంలోనే పార్టీ కార్యక్రమాలో తండ్రితోపాటు చురుగ్గా పాల్గొంటున్న వై.ప్రణయ్‌రెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించి ఎ న్నికల బరిలో దింపాలని వైసీపీ అధిష్టాన వర్గం భావిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉండి ఇప్పటి వరకు చురుకైన రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ తనకంటూ ఓ ప్రత్యేకత పెట్టుకున్నారు. విద్యార్థి దశలో ఎఐఎస్ఎఫ్‌లో పని చేశారు. ఆ తర్వాత సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల్లో పని చేశారు. వైసీపీ ఆవిర్భావం నుంచి సీఎం వైఎస్.జగన్‌వెంటే విశ్వేశ్వర్‌రెడ్డి నడుస్తున్నారు. వైసిపి అధిష్టాన వర్గంతో కూడావిశ్వేశ్వర్‌రెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వై.ప్రణయ్‌రెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇది నిజమా కాదా అన్నది వేచి చూడాల్సింది.

- ఒకేరోజు పోటాపోటీ సమీక్షలు - హీటెక్కిన హిందూపురం రాజకీయం

హిందూపురం, జనవరి 8 ప్రభాతవార్త

వైనాట్ హిందూపురం.. అనే టార్గెట్‌తో బాలయ్యకు చెక్ పెట్టాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రంగంలోకి దిగగా ఈ ఎన్నికల్లో కూడా గెలిచి హ్యాట్రిక్ కొడతానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సవాల్ చేస్తున్నారు. వీరద్దరూ ఒకేసారి నియోజకవర్గంలో పర్యటిస్తుండడంతో హిందూపురం రాజకీయం సడన్‌గా హీట్ ఎక్కింది. ముఖ్యంగా హిందూపురం ఎమ్మెల్యే టికెట్ దీపికమ్మకే నని మంత్రి ప్రకటించడంతో కొందరు కార్యకర్తల్లో ఉన్న అయోమయం తొలగిపోయింది. వైసిపి రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్, విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం, హిందూపురం నియోజకవర్గాలను టారె ్గట్ చేసుకుని గేమ్ ప్లాన్‌లో భాగంగానే నియోజకవర్గంలో వరుసగా 6 రోజుల పాటు పెద్దిరెడ్డి పల్లెబాట పట్టారు. హిందూపురం మండలం, లేపాక్షి, చిలమత్తూరులో రెండు రోజుల చొప్పున ఆయా పంచాయతీల కేంద్రాలకు వెళ్లి క్షేత్రస్థాయి సమీక్షలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు హిందూపురం దక్షిణ మండలం ప్రాంతంలోని ఏడు పంచాయతీల్లో సదస్సులకు భారీ సంఖ్యలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావడం కనిపించింది. మంత్రి ప్రసంగాల్లో క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలపై కూడా ఫోకస్ పెట్టడం పార్టీకి ప్లస్ పాయింట్‌గా పలువురు పేర్కొంటున్నారు. కాగా గ్రూపు తగాదాలకు పేరొందిన హిందూపురం వైసిపిలో కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి హాజరు కాగా ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ గైర్హాజరు కావడం చర్చనీయాంశమైంది. హిందూపురంలో ఎలాగైనా గెలుపు సాధించాలన్న లక్ష్యంతో మంత్రి తరుపున చిత్తూరు జిల్లా నుండి ఆరుగురు ప్రత్యేక రాజకీయ పరిశీలకులు దగ్గరుండి పార్టీ వ్యవహారాలను పర్యవేక్షిస్తుండడం ఆసక్తికంగా మారింది. మరోవైపు నాలుగు దశాబ్దాల టిడిపి విక్టరీని హా ్యట్రిక్ గెలుపుతో కంటిన్యూ చేయాలని ఎమ్మెల్యే బాలకృష్ణ ధీమాగా వున్నారు. అందుకేమ అధికార పార్టీకి ధీటుగా వరుస సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో ఇది మూడోసారి బాలయ్య పర్యటన, గత నెలలో చిలమత్తూరు, లేపాక్షి మండలాల పంచాయతీల సమీక్ష నిర్వహించి నాయకులతో విడివిడిగా మాట్లాడిన బాలయ్య పార్ట్ి పటిష్టతకు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే కోవలో సోమవారం నుండి మూడు రోజుల పాటు సదస్సులు చేపడుతున్నారు. తొలిరోజు హిందూపురం రూరల్ మండలం నాయకులతో భేటీ అయ్యారు. స్థానిక జెవిఎస్ ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తలతో కోలాహలంగా నెలకొంది. మంగళ, బుధవారాల్లో హిందూపురం టౌన్ సమీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను ఇప్పటికే ఎమ్మెల్యే పిఎలు సురేంద్ర, శ్రీనివాస్‌రావు, ఇతర నాయకులు పూర్తి చేశారు. గత టిడిపి పాలనలోనే హిందూపురం ప్రాంత అభివృద్ధి జరిగిందని, వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడి అరాచకం రాజ్యమేలుతోందని ప్రజల్లో వ్యతిరేకత వున్నందున మరలా టిడిపి అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. హిందూపురంపై మంత్రి పెద్దిరెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడంతో టిడిపి నాయకులు అలర్ట్ అయ్యారు. వైసిపికి ధీటుగా ఆ పార్టీ నాయకులు కౌంటర్ పాలిటిక్స్ అమలు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే పెద్దిరెడ్డితో ధీ అంటే ధీ అనేటట్లుగా పోటాపోటీ సమావేశాలు ఒకేసారి ప్రారంభిచడం అటు రాజకీయ వర్గాలు ఇటు ప్రజల్లో తీవ్ర ఉత్కంఠత రేపింది. పెద్దిరెడ్డి స్కెచ్ ఫలించకుండా వుండాలంటే ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని, ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు పార్టీ నుండి చేజారి పోకుండా కాపాడుకోవాలని భావిస్తున్నారు. అలాంటి నాయకులు ఎవరెవరు వున్నారు అన్న కోణంలో ప్రత్యేక నిఘా పెట్టారు. ఏది ఏమైనా ఎన్నికలకు ఇంకా మూడు నెలల ముందే హిందూపురం రాజకీయం హీట్ ఎక్కడం, రానున్న రోజుల్లో ఇంకా హై రేంజ్‌కు చేరడం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పెనుకొండ కోటపై మరోసారి వైసీపీ జెండా ఎగురవేద్దాం

- మా కార్యకర్తల జోలికి వస్తే.. ఖబడ్దార్- బతేదేపాకు మంత్రి ఉషాశ్రీ చరణ్ హెచ్చరిక

పెనుకొండ, జనవరి 8 ప్రభాతవార్త

పెనుకొండ కోటపై వైఎస్ఆర్‌సిపి జెండాను మరోసారి ఎగురవేద్దామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. సోమవారం పట్టణం లోని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ స్వగృహంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి శ్రేణులను మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు పరిచయం చేశారు. నికయోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా వైసీపీ శ్రేణులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. పెనుకొండ గడ్డ వైసీపీ అడ్డా అన్నారు. ఈ రోజు నుంచి తెలుగుదేశం నాయకులెవరైనా సరే మా కార్యకర్తల జోలికి వచ్చినా, దాడులు చేసినా ముందు ఉషాశ్రీని దాటాలన్నారు. ఓ అక్క చెల్లిగా మీ ఇంటి ఆడ బిడ్డగా మీ ముందు రక్షణ గోడలా ఉంటానని పేర్కొన్నారు. తెలుగుదేశం కవ్వింపు చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. జగన్ మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని అందుకు ప్రతి ఒక్కరూసైనికుల్లా పోరాటాలు చేయాలన్నారు. అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ కష్టనష్టాల్లో తోడుగా ఉంటానన్నారు. ఇన్నేళ్లు శంకరన్నను ఎలా ఆదరించారు. అలాగే నన్ను కూడా ఆదరించాలని ఆమె వైసీపీ శ్రేణులను కోరారు.

మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

ఉషాశ్రీ చరణ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి : ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

నూతన సమన్వయకర్త ఉషాశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి అని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అన్నారు. ఇన్నేళ్లు నన్ను మీవాడిలా ఎలా ఆదరించారో నేటి నుంచి ఉషాశ్రీని అలాగే ఆదరించాలన్నారు. ఆమెను మన ఇంటి ఆడబిడ్డలా చూసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే మన విజయానికి పునాది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సానిపల్లి మంగమ్మ, రాష్ట్ర వాల్మీకి బోయ కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, పెనుకొండ నియోజకవర్గంలో ఐదు మండలాల జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తఉల, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మేము పార్టీకి విధేయులం

- ప్రాణం పోతుందన్న సరే.. రాజకీయంగా జగనన్నతోనే నడుస్తా - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, జనవరి 8 ప్రభాతవార్త

తాము వైఎస్ఆర్‌సిపికి విధేయులమని ప్రాణం పోతున్నా సరే రాజకీయంగా వైఎస్ జగన్‌తోనే నడుస్తామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యేపత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. ఆదివారం రాత్రి తాను ఫేస్ బుక్‌లోలైవ్‌లో నేను మాట్లాడిందేమిటి.. ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది ఏమిటని అని కావాలంటే నా లైవ్ వీడియో మరోసారి చూడాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను నీటి పంపిణీ గురించి జిల్లా స్థాయిలో అధికారులను ఉద్దేశించి మాట్లాడినట్లు అందరూ ఒకే పార్టీకి చెందిన వారం అయినప్పటికీ ఎవరికీ వారు నియోజకవర్గాల ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తారని అన్నారు. ఈ క్రమంలోనే పక్క నియోజకవర్గాల్లోని వారితోనే పోరాటం చేయాల్సి వస్తోందని వివరించారు. ఇలాంటి పోరాటాలు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జరిగింది ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోండి ఎమ్మెల్యే టికెట్ గురించి ప్రశ్నలు అడిగినప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి అప్పజెప్పిన బాధ్యతను మేము చేశాం. ఆయన స్ఫూర్తితోనే నియోజకవర్గ ప్రజలకు మా చేతనైంది చేశాం.. అని సమాధానం ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు లేకపోతే 40 ఏళ్లుగా పరిష్కారం కాని శింగనమల చెరువు లోకలైజేషన్ సాధ్యమయ్యేదా, మిగులు జలాలను మానియోజకవర్గం చెరువులకు కేటాయించుకోవడం అయ్యే పనేనా, సీఎం రిలీఫ్ ఫండ్ మొదలుకుని ఎన్నో రకాల మా నియోజకవర్గ ప్రజలను ఉదారంగా ఆయన ఆదుకున్నారు. ఇవన్నీ మర్చిపోతామని ఎలా అనుకున్నారు. అనవసరంగా ఎక్కడికక్కడ నా మాటలను వక్రీకరించి పద్మావతి పార్టీకి గుడ్‌బాయ్ చెబుతోందని, ఎదురు తిరిగిందని బురదజల్లే ప్రయత్నం చేస్తోందని దుష్ప్రచారం చేస్తున్నారు. అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికీ, నేను నా భర్త ఆలూరు సాంబశివారెడ్డి జగనన్నకు విధేయులం. రాజకీయంగా ఓనామాలు తిరగని మమ్మల్ని జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు ఈ స్థాయికి తీసుకొచ్చారు. మాది రాజకీయ కుటుంబం కాదు, అనవసర రాజకీయాలు చేయడం మా చేత కాదని, మాకు తెలిసిందల్లా ఒక్కటే. మాకు చేతనైందల్లా ఒక్కటే అది జగన్ అడుగు జాడల్లో నడవడమే అని ఆమె గంటాపదంగా చెప్పారు.

పింఛన్ల పెంపుతో సీఎం జగన్ మాట నిలబెట్టుకున్నాడు

- కంబదూరులో లబ్ధిదారులకు పెంచిన పింఛన్లు పంపిణీ చేసిన కళ్యాణదుర్గం వైకాపా సమన్వాయకర్త ఎంపి తలారి రంగయ్య


పింఛన్లను అందజేస్తున్న దృశ్యం

కంబదూరు,జనవరి 8,ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో సోమవారం నిర్వహించి పెంచిన పింఛన్ల పంపిణి కార్యక్రమానికి ఎంపి,కళ్యాణదుర్గం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రభుత్వం పింఛన్ దారులకు 2750 నుంచి 3000 రూపాలయకు పెంచిన పింఛన్‌ను లబ్ధిదారులకు పంపిణి చేశారు.అంతకు మునుపు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు,వితంతువులకు పింఛన్లు పెంపుపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నాడని ఎంపి తలారి రంగయ్య పేర్కొన్నారు.ప్రజా సంక్షేమానికి లక్షల కోట్లు రూపాయలు కేటాయించన ఏకైక ముఖ్య మంత్రి జగన్ అన్నారు.చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో మోసపూరిత హామిలతో ముందుకు వస్తారని ప్రజలు ఎవరు నమ్మ వద్దునని తెలియజేశారు.రాబోయేది జగనన్న రాజ్యం అని దీమా వ్యక్తం చేశారు.బడుగు బటహీన వర్గాల జీవితాల్లో వెలుగును నింపిన జగన్‌మోహన్‌రెడ్డి తిరిడి ముఖ్య మంత్రిని చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు వైయస్సా ర్‌సిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనతో రాష్ట్రం అస్తవ్యస్తం

- నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే పాత్ర శూన్యం - మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 08, ప్రభాతవార్త ప్రతినిధి:

ముఖ్యమంత్రిగా జగన్ పాలనలో రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారింది, ముఖ్యంగా అన్నిరకాల వస్తువులపై ధరలు పెరిగాయని, అంగన్‌వాడీ,మున్సిపల్ కార్మికులు, ఆశావర్కర్లు ఇలా ప్రతి ఒక్క వర్గం రోడ్లపైకి వచ్చారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. సోమవారం సాయంత్రం తెదేపా కార్యాలయం నందు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ఎన్నికల ముందు జగన్ 731 హామీలు ఇచ్చారని, 5 యేళ్ళ పదవీ కాలం ముగుస్తున్నా ఇంకా 621 హామీలు ఇంకా అమలు చేయలేదన్నారు. 2024 ఎన్నికలకు ముందు మద్యపాన నిషేధం చేసి ఎన్నికలకు వస్తానని చెప్పి వివిధ రకాల సొంత బ్రాండ్‌లతో 36 వేల కోట్ల రూపాయలు ఆర్జించారని, పేదలకు 26 లక్షల గృహాలు నిర్మించి ఇస్తామి చెప్పి వేల సంఖ్యలో కూడా పూర్తి చేయలేకపోయారన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులతో జగనన్న కాలనీలు నిర్మించుకున్నారని, జగన్ తన పాలనలో రైతులకు పూర్తిగా అన్యాయం చేశారని, 3,500 మందిరైతులు ఆత్మహత్యలుచేసుకున్నారన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం ఇస్తానని చెప్పి మోసం చేశారని,అన్యాయాలు, అరాచకాలు, అక్రమాలతో ప్రజలకు నరకం చూపించాడన్నారు. ఈనకు 25 మంది ఎంపిలను ఇస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి ఇప్పుడు కేంద్రం వద్ద సాష్టాంగా నమస్కారం చేస్తున్నాడని, తన కేసుల మాఫీ కోసం అంధ్రప్రదేశ్ ప్రతిష్టను మంటగలిపాడన్నారు. సత్యసాయి జిల్లాతో పాటు పుట్టపర్తి నియోజకవర్గంలో తనకు ఆస్తులు ఉన్నాయని, పుట్టపర్తిలో తనకు ఓటరు గుర్తింపు కార్డు ఉందని, నల్లమాడ, పుట్టపర్తినియోజకవర్గాల్లో ఆరు దఫాలు ఎమ్మెల్యేగా పోటీ చేశానని, ఇప్పటికీ తనను నాన్‌లోకల్ అని చెప్పడం సరైంది కాదని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అనంతపురంలో జన్మించారని, హైదరాబాద్‌లో చదువుకొని ఉద్యోగం పొందారని, మీనాన్న, తాతలు నల్లమాడ మండంలో ఉట్టి ఉండవచ్చని, నీరు నాన్ లోకల్ అని, నేను కాదని పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఆయన పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమని, రాజకీయాలను కార్పోరేట్ వ్యాపారంగా చూసిన ఘనత ఈ ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

చేనేత బతికితేనే.. ధర్మవరం బతుకుతుంది

- మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమలను తీసుకొస్తాను - సమస్యలు పరిష్కరించనప్పుడు గుడ్ మార్నింగ్ కార్యక్రమం ఎందుకు..? - పాదయాత్ర ముగింపు సందర్భంగా పరిటాల శ్రీ రామ్ వెల్లడి

శ్రీరామ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం, కార్యక్రమానికి హాజరైన టీడీపీ శ్రేణులు, ప్రజలు

అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో

చేనేత కార్మికులు బ్రతికితేనే ధర్మవరం బ్రతుకుతుందని లేదంటే అసలు మనుగడే ఉండదని టిడిపి యువ నాయకుడు, ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో గత రెండు రోజులుగా సాగిన పాద యాత్ర సోమవారంతో ముగిసింది. చివరి రోజు యాదవ వీధిలోని ఈశ్వరుని గుడి వద్ద నుంచి పాద యాత్ర ప్రారంభించి 23, 22, 21, 20, 19, 18 వార్డుల్లో పాదయాత్ర కొనసాగి ంది. ప్రతి వార్డు లోనూ శ్రీరామ్‌కు ప్రజలు వివిధ సమస్యలు కూడా ఏకరువు పెట్టారు. విజ్ఞాప పత్రాలు ఆయన చేతికి అందించి సమస్యలు వివరించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, డ్రైనేజీ, రోడ్డు సమస్యలు అలాగే మహిళలకు ఉపాధి లేకపో వడం, చేనేత కార ఇమకుల ఇబ్బందులు ఇలాంటి వన్నీ శ్రీరామ్ దృష్టికి తసీఉకొచ్చారు. శ్రీరామ్ అప్యాయంగా పలకరి స్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రజలు తన దృస్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని వారికి హామీ ఇచ్చారు. చేనేత కార్మికు లతో ఈ ఐదు రోజుల్లో చాలా చోట్ల ముఖాముఖిలు నిర్వహి ంచారు. అలాగే మహిళలతో కూడా చాలా సేపు మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. చివరిరోజు పాదయాత్ర ముగింపు తర్వాత ఎన్టీఆర్ సర్కిల్ లో ముగింపు సభ నిర్వహ

న్యూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 8 ప్రభాతవార్త

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ఆవిష్కరణ ప్రజలకు శుభం కలగాలని ఆకాంక్ష చర్చ్ కమిటీ అధ్యక్షులు, జిల్లా విని యోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షు లు చల్లా రాజశేఖర్‌చౌదరి క్రైస్తవ ఆధ్యాత్మిక క్యాలెండర్ ఆరాధన టివి ఛానల్ వారి రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తు మారుమూల ప్రాంతాల్లోని వారికి దేవుని వాఖ్యము అందాలని రోజువారీ ఈ క్యాలెండర్ ద్వారా చదువు కోవచ్చని ఈ క్యాలెండర్స్ పంపిణీ యాజమాన్యంకి కృతజ్ఞతలు తెలిపారు. క్యాలెండర్‌ను ప్రార్థనతో మొదటి ప్రతి పెద్దలు చల్లా రాజశేఖర్ చౌదరి విడుదల చేసి దైవజనులు, డిఎన్.పాల్, యేసయ్యకి అందించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పెద్దలు హెడ్‌మాస్టర్ భాస్కర్, బంగ్లా ప్రసాద్, రోజ్లీ రాజేష్, జోసెఫ్ కిశోర్, రవి, సునీల్, చంద్రశేఖర్, తిమోతి, అహరోన్, సువార్త బృందం వారు సెలిన చౌదరి, శాంతి ఐసయ్య, శాంతి, ప్రెస్కిల్లారాణి, సావిత్రి, సుశీలమ్మ, ఆనంద మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వేపులపర్తి ఎరువు దుకాణాల్లో సోదాలు నిర్వహించిన ఎడిఎ లక్ష్మనాయక్

-రూ 66000 ఎరువులను అమ్మకాన్ని నిలిపివేత

బ్రహ్మసముద్రం జనవరి 08 ప్రభాతవార్త,

ఎరువులదుకాణాలలో తకిఖీ చేస్తున్న దృశ్యం

మండలంలోని వేపులపర్తి గ్రామంలోవున్న ఎరువుల దుకాణాల్లో సోమవారం ఎడిఎ లక్ష్మనాయక్ సోదాలు నిర్వహించారు.సోదాలలో ఎరువులు అనుమతులులేని ఎరువులు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకొన్నట్టు తెలిపారు.అనుమతులు లేకుండా లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్స్ వారిపై 50వేలు, రూపఫర్టిలైజర్‌వారికి 6000,కీర్తన ఫర్టిలైజర్‌కు 10250 రుపాయల అనుమతిలేనిఎరువులను అమ్మకాన్నినిలిపివేసినట్టు ఏఓసరిత తెలిపారు. సరైన అనుమతులు అందించి అమ్మకాలను మెదలు పెట్టాలని తెలిపారు.

పశువుల సెడ్‌లకు ధరకాస్తు చేసుకొండి

బ్రహ్మసముద్రం జనవరి 08 ప్రభాతవార్త,

పశువుల సెడ్‌లకు ధరకాస్తు చేసుకొవాలని పశువైధ్యాదికారి నవీన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.మండలంలోవున్న పశువులువున్న రైతులు వాటికి సెడ్‌లకోసం ప్రభుత్వం ఉపాదిహామి పథకం ద్వారా షెడ్‌లకు నిధులు ఇస్తుందని పశువుల సెడ్‌వున్నవారు తమ ఆధార్‌కార్డు,జాబ్‌కార్డు, పట్టాదారుపాస్‌బుక్,రేషన్‌కార్డుకు 5 ఎకరాలలోపువున్న పాడిరైతులు పైనతెలిపిన జిరాక్సులు రాయదుర్గం పశువైధ్యశాలలో అందించాలని తెలిపారు.సర్పంచ్‌లు ఎంపిటీసీలు తమ గ్రామ పరిధిలోని రైతులకు తెలియజేయాలని అన్నారు. ఏపిఓ అవినాష్ పాడిరైతులు పైన తెలిపిన జిరాక్సులు పశువైధ్యశాలలో అందిస్తే అర్హులైన వారిని గుర్తించి మండల వ్యాప్తంగా 50 మంది పాడిరైతులకు వారికి మాత్రమే మంజూరు చేస్తామని అన్నారు.రెండు పశువుల సెడ్‌కోసం లక్షరుపాయలు,నాలుగు పశువులకు లక్షాయాభైవేలు,6 పశువులకు లక్షా ఎనభైవేలు ఉపాదిహామి ద్వారా అందిస్తామని మండలానికి 50 యూనిట్‌లు మజూరు అయినట్టు తెలిపారు,ఇందులో 50 శాతం ఎస్సీ,ఎస్టీలకు కేటాయిస్తారని తెలిపారు.ఆశక్తి గలవారు రాయదుర్గం పశువైధ్యశాలలో జిరాక్సులు అందించాలని తెలిపారు.

ముఖ్యమంత్రి గుడ్డి బెదిరింపులకు భయపడేదేలే... అంగన్వాడీలు

బొమ్మనహాళ్, జనవరి 08 ప్రభాతవార్త:

నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు...

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్మా చట్టం జిఓ విడుదల చేసి గుడ్డి బెదిరింపులకు పాల్పడితే ఎవరూ భయపడేదిలేదని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోరి నాగరాజు, పిసిసి కమిటి మెంబర్ గంజి గోవిందు, మురళి, గంగాధరలు పేర్కొన్నారు. సోమవారం 28వ రోజులు మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న నిరసనకు వారు మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ చీకటి జివోలకు భయపడకండి అని, ఇలాంటి బెదిరింపులను ఎదుర్కొని సమ్మెను కొనసాగించాలని వారు సూచించారు. ఎప్పటికి కాంగ్రెస్‌పార్టీ మీకు అండగా ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీల అధ్యక్షురాలు పార్వతి, కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పనులుచేసి టికెట్ ఆశించడం సబబేనా...

- మూడుసార్లు పిలిచి టికెట్ ఇచ్చినందుకా... -

అభినేతను కూడా అగౌరవంగా మాట్లాడుతావా....

వైసిపి యువ నాయకుడు నవిన్‌కుమూర్‌రెడ్డి...

రాయదుర్గం, జనవరి 08 ప్రభాతవార్త:

విలేఖర్లతో మాట్లాడుతున్న నవిన్‌కుమార్‌రెడ్డి....

2019ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే అయిన నీవు అనేక తప్పుడు పనులుచేసి అవినీతి, ఆరోపణలు ఎదుర్కొంటున్న నీవు రానున్న ఎన్నికల్లో టికెట్ ఆసించడం సబభేనా కాపు రామచంద్రారెడ్డి గారూ అంటూ ఎమ్మెల్యేకు సోదరుడైన హంపారెడ్డి కుమారుడు వైసిపి యువనాయకుడు నవిన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం రాయదుర్గం పట్టణంలో వారి స్వగృహం నందు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ఆరోపణలు ఎదుర్కొన్న నీకు టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఒక్కటి కాదు రెండు కాదు ప్రతిచోట, ప్రతి మండలంలోను అవినీతే, పట్టణంలో సబ్‌రిజిస్టర్ కార్యాలయం నందు నీ వేధింపుల వల్ల సబ్‌రిజిస్టార్ ఆరు నెలల పాటు సెలవుమీద వెళ్లిన మాట వాస్తవం కాదా అన్నారు. కణేకల్లు పోలీస్‌స్టేషన్లో నీ ఇసుక దందా లారీలను పట్టుకుంటే అధికార పార్టీ ఎమ్మెల్యేవై ఉండి పోలీస్‌స్టేషన్లో ధర్నా చేయడం సిగ్గుఅనిపించలేదా ఇది నిజం కాదా అన్నారు. ఈ సంఘటనపై ఎస్పై ఎంత ఆవేదన చెందాడో తెలుసా, ప్రక్క రాష్ట్రం నుండి ఆక్రమంగా డిజల్ దందాచేసింది నిజం కాదా అన్నారు. మీరు చేసిన అన్యాయాలు, ఆక్రమాలపై పార్టీ అధిష్టానం వద్ద సర్వే రిపోర్టులన్ని ఉన్నందునే నీకు టికెట్ నిరాకరించడం జరిగిందని అన్నారు. కానీ పార్టీ మాత్రం మీకు ఏనాడు అన్యాయం చేయలేదని, పార్టీని దూషించే టప్పుడు ఓసారి వెన్నకు తిరిగి చూసుకోవాలని హితువు ఫలికారు. అనాడు వైయస్ రాజశేఖర్‌రెడ్డి అనంతరం గాలిజనార్ధనరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి వీరంతా సహాయం చేయకపోతే నీవు ఎక్కడ ఉండేవాడివని ప్రశ్నించారు. ఇక నుంచైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుమార్‌గౌడ్, మణి, ఆనంద్, బాలిరెడ్డి, మల్లికార్జున, జలంధర్‌రెడ్డి, బీమిరెడ్డి ఉన్నారు.

శిథిలావస్థలో ఉప ఖజానా కార్యాలయం...

భయాందోళనలో ఉప ఖజానా ఉద్యోగస్థులు...

కణేకల్లు, జనవరి 08 ప్రభాతవార్త:

శిథిలావస్థలో ఉన్న ఉప కార్యాలయం...

మండల కేంద్రం నందు రాంనగర్ నందుగల ఉప ఖజానా కార్యాలయం కణేకల్లు మరియు బొమ్మనహాళ్ ఉభయ మండలాలకు సేవలందిస్తున్నటువంటి ఉప ఖజానా కార్యాలయం సుమారు 40 సంవత్సరాల క్రితం ఈ భవనమును నిర్మించారు. ఈ కార్యాలయం ప్రస్తుతం పూర్తి శిథిలావస్థలో ఉన్నది. ఇందులో పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్థులు భయాందోళనలో పనిచేస్తున్నారు. ఎప్పుడు పై పెచ్చులు ఊడి పైన పడుతుందో తెలియని పరిస్థితిఉంది. కార్యాలయం అంతా గుంతల మయంగా ఏర్పడింది. వర్షం వస్తే పూర్తిగా భవనం అంతా కారుతుందని, అందువల్ల పనిచేయుటకు ఇబ్బందికరంగా ఉంటుందని, రికార్డులన్ని తడిసి ముద్ద అవుతాయని, భవనానికి సరైనటువంటి కిటికిలు, డోర్లు లేనందువల్ల చుట్టుపక్కల ఉన్నటువంటి ముళ్ల కంపలలో నుండి విష పాములు లోపలికి వస్తాయని, వాటితోనే సహవాసం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎప్పుడు ఎటు నుండి ఎలాంటి ప్రమాదం వస్తుందో తెలియని భయం భయాందోళనలతో ఉద్యోగం చేయవలసిన పరిస్థితి ఉందని, ఈకార్యాలయం నందు శుభ్రం చేయడానికి స్వీపర్ మరియు వాచ్మెన్ కూడా లేరని, గతంలో పై కప్పు పెచ్చులు ఉబ్బిపోయి వేలాడుతుండగా మండల తహసీల్దార్ కార్యాలయం నందు పని చేస్తున్నటువంటి గ్రామ నౌకరులను పిలిపించి ఉబ్బిన పైకప్పు పెచ్చులను పడగొట్టించామని ఉద్యోగస్థులు తెలియజేశారు. కావున ప్రభుత్వ ఉన్నతాధికారులు దీనిపై చొరవ చూపి నూతన భవనాన్ని నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని ఉప ఖజానా ఉద్యోగస్తులు తెలిపారు.

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు అస్తవ్యస్తం... సిపిఐ

నామమాత్రానికే కరువు మండలాలుగా ప్రకటనా?

రాయదుర్గం రూరల్, జనవరి 08 ప్రభాతవార్త:

వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు..

వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర సరుకులు పెరగడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు జీవనం సాగించడం ప్రస్తుత పరిస్థితుల్లో చాలా కష్టంగా మారాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నాగార్జున పేర్కొన్నారు. గ్యాస్, పెట్రోల్, డిజిల్, విద్యుత్ చార్జీలతో పాటు నిత్యావసర ధరలు కూరగాయల ధరలను తగ్గించాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి డిప్యూటి తహసీల్దార్ సురేష్‌బాబుకు వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సామాన్య, మధ్య తరగతి నిరుపేద ప్రజలు జగనన్న ఇంటటి నిర్మాణాలు పూర్తి అవుతాయని ఎంతో ఆశతో ఎదురు చూశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31లక్షల ఇల్లు నిర్మాణం చేపట్టామని చెప్పి కాలయాపన గడుపుతున్న ప్రభుత్వంపై మండిపడ్డారు. నేటి వరకు మూడు లక్షలు కూడా పూర్తికాని పరిస్థితి నెలకొందని, టిడ్కో ఇల్లు నిర్మాణం 90శాతం పూర్తి అయినప్పటికి ఇంతవరకు ఎక్కడ గృహప్రవేశం కానీ పరిస్థితి నెలకొందన్నారు. ఒకపక్క కరువుతో ప్రజానీకం, రైతన్నలు ఆల్లాడి పోతుంటే పనులు లేక వలసలు వెళుతుంటే ప్రభుత్వం వలసలను నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ నేపథ్యంలో సామాన్య, మధ్య తరగతి పేద ప్రజలఉ జీవనం దుర్లభం అయిపోయిందన్నారు. బియ్యం ధరలకు రెక్కలు వచ్చి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. కావున ప్రభుత్వం స్పందించి పేద ప్రజానీకానికి అనుగుణంగా అన్ని రకాల రేట్లు తగ్గించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలలో సిపిఐ తాలుకా సహాయ కార్యదర్శి గురుస్వామి, సిపిఐ మండల కార్యదర్శి హనుమంత, రైతు సంఘం తాలుకా కార్యదర్శి తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు, ఏఐవైయఫ్ తాలుకా అధ్యక్ష కార్యదర్శులు కుమార్, కొట్రేష్, తాలుకా కార్యవర్గ సభ్యులు యోగేంద్ర, సునిల్, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు అభినందనలు... బండిక్రిష్టప్ప...

రాయదుర్గం, జనవరి 08 ప్రభాతవార్త:

విరాళం ఇస్తున్న బండి క్రిష్టప్ప...

పట్టణంలోని కోటలో మారెమ్మ దేవాలయం వద్ద నిర్మాణంలో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్ధరణ పనులు వడివడిగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం రాయదుర్గం పట్టణంలోని లక్ష్మిబజార్ శ్రీ లక్ష్మినారాయణ హమాలీ యూనియన్ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు, ఇతరసభ్యులు వాల్మీకికళ్యాణమండపం పునరుద్ధరణపనులకు రూ.50,000 లు విరాళం ఇచ్చారు. విరాళం రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్‌టి. సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి పైతోట రఘు, ఆసేవా సమితి సభ్యులకు హమాలి యూనియన్ కార్మిక సోదరులు విరాళం అందజేశారు. హమాలి యూనియన్ కార్యాలయంలో విరాళం అందుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ హమాలి యూనియన్ కార్మికులు కష్టపడిన సొమ్ములో విరాళం అందించి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారని ఆయన అన్నారు. హమాలి యూనియన్‌లోని ఆయా సామాజిక వర్గాలకు చెందిన కార్మిక సోదరులు కళ్యాణమండపం పునరుద్ధరణ పనులకు విరాళం ఇవ్వడం అభినందనీయమని వాల్మీకి సామాజిక వర్గం సోదరులు స్వచ్ఛందంగా విరాళాలఉ అందించి కళ్యాణమండపం పునరుద్ధరణ పనులకు సహకరించాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం సభ్యులు సిద్దలింగప్ప, తిప్పేస్వామి, పైతోట ముత్తయ్య, అజయ్, టైలర్ రఘు, రాముడు, హనుమంతు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల విన్నూతన నిరసన...

రాయదుర్గం రూరల్, జనవరి 08 ప్రభాతవార్త:

పోర్ల దండాలతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు...

ప్రభుత్వం చూపుతున్న మోండి వైఖరికి నిరసనగా రాయదుర్గం పట్టణంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సోమవారం నిర్వహిస్తున్న 28వ రోజు విన్నూత్నంగా పొరుళ్ల దండాలతో నిరసన తెలిపారు. తాము కోరుతున్న న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏమాత్రం పట్టించుకోకుండా తమను ఇబ్బందులకు గురిచేస్తూ తాము నిరసనలో ఉన్న అంగన్వాడీ యంత్రాంగం మాత్రం ఖచ్చితంగా నిర్వహించి తీరాలని మా పై ఎస్మా చట్టం అమలుచేస్తూ జివో జారీ చేయడం ఏమాత్రం సమంజసం కాదని, అలాగే మా స్థానంలో తాము చేయాల్సిన వృత్తిని మరొక్కరి ద్వారా చేయించడం హేయమైన కార్యమని, మా డిమాండ్లను పరిష్కరించి తక్షణమే పరిష్కారం చేయాలని, లేనియడల సమ్మెను మరింత ఉధృతంగా కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

సంతాపం తెలిపి నివాళులర్పించి

డి.హిరేహాళ్ జనవరి 8 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న ఏపీఐఐసీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి

నివాళులు అర్పిస్తున్న వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి

డి.హిరేహాళ్ మండలం దొడగట్ట గ్రామ వైకాపా నాయకుడు సర్పంచి సలహాదారుడు పెద్ద ఆంజనేయలు సోదరుడు రామాంజనేయులు అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం మరణించారు. ఈ సమాచారం అందుకున్న ఏపీఐఐసీ ఛైర్మెన్ మెట్లు గోవిందరెడ్డి, మండల కన్వీనర్ వన్నూరుస్వామి వేరువేరు సమాయాల్లో వెళ్ళి మృతుడి బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యలను కలసి పరామర్శించి అధైర పడకుండా కుటుంబాన్ని ధైర్యంగా నడపాలని మృతుడి భార్యకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వైకాపా నాయకులు సుదర్శన్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, యు.నాగరాజు, రహంతుల్లా, మురళీమోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, మజీ సర్పంచి ఆంజనేయులు ఉన్నారు.

అర్హులందరికి పింఛన్లు

డి.హిరేహాళ్ జనవరి 8 ప్రభాతవార్త



పింఛన్ పంపిణీలో పాల్గొన్న సర్పంచిలు, వైకాపా నాయకులు

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవ్వ, తాతలకు ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికి పింఛన్ పెంచడం జరిగిందని వైకాపా నాయకుడు అంజిరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన డి.హిరేహాళ్ మండలం నాగలాపురం సచివాలయం వద్ద సర్పంచిలు హనుమంతరెడ్డి, పరమేశ్వరప్ప, ఎంపీటీసీ సలహాదారులు అంగడి గోవిందులతో కలసి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచి పింఛను రూ.3000లు వారు పింఛన్ దారులకు అందించి ఇచ్చిన మాటను మీ బిడ్డ జగనన్న నిలుపుకున్నారని ఈ సారి కూడా మీరు సి.ఎం.కు అండగా నిలువాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్మా కక్షసాధింపు చర్య...యూటీఎఫ్

డి.హిరేహాళ్ జనవరి 8 ప్రభాతవార్త

అంగన్వాడీలకు సంఘీబావం తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

మాట్లాడుతున్న యాటీఎఫ్ కార్యదర్శి రామాంజనేయులు

రాష్ట్రవ్యాప్తంగ తమ డిమాండ్ల సాధన కోసం గత 28 రోజులుగ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు శాంతి యుతంగ చేస్తున్న సమ్మెను నిషేదిస్తూ ఎస్మా చట్టవరిధిలోకి సమ్మెను తీసుకురావడం దుర్మార్గమైన చర్యని మండల యూటిఎఫ్ కార్యదర్శి రామాంజనేయులు దుయ్యబట్టారు. సోమవారం ఆయన మండల యూటీఎఫ్ నాయకులుటి.హనుమంతప్ప, రామచంద్రప్పలతో కలసి కేంద్రంలోని అంగన్వాడీల సమ్మె శిబిరంకు చేరుకుని సంఘీబావంతెలిప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా పదయాత్ర సందర్భంగా మీరు అంగన్వాడీలకు ఇచ్చిన హామీల మేరకు జీతాల పెంపు తదితర న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతున్న వారి సమస్యలను పరిష్కరించకపోగా వారిపై చర్యలు తీసుకొంటామనడం ప్రభుత్వం దొల్లతనం చెప్పకనే బటపడిందని ఆయన విమరిశించారు. ఉద్యోగుల పట్ల నిరంకుశ దోరణి తగదని ఉద్యమాల అణచివేత ప్రభుత్వం మానుకోవాలని, ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలసిపోయాని ప్రభుత్వ తక్షణం ఎస్మాను వెనక్కితీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బేషజాలకు వెళ్ళకుండ అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించి వారు విధుల్లో చేరేలా శాంతియుత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంకు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ యూనియన్ నాయకురాలు గోవిందమ్మ, సీఐటీయూ నాయకులు నాయకుల లోకేష్, మల్లికార్జున, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

శ్రీరామిరెడ్డి త్రాగునీటి కార్మికులతో చర్చలు విఫలం....

కణేకల్లు, జనవరి 08 ప్రభాతవార్త:

కార్మికులతో చర్చిస్తున్న అధికారులు...

మండల కేంద్రం నందు ఆలూరు పంప్ హౌస్ వద్ద శ్రీరామిరెడ్డి తాగు నీటి కార్మికుల సమ్మె సోమవారంకు ఎనిమిదవ రోజు చేరుకుంది. కార్మికులకు రావలసినటువంటి బకాయి పడ్డ జీతాలు పిఎఫ్ మరియు గత ఒప్పందం ప్రకారం రూ.3100 పాతబకాయి, సమస్యలను పరిష్కరించాలంటూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు మోటార్లను బంద్ చేసుకొని సమ్మెబాట పట్టారు. దీంతో అనేక గ్రామాలకు నీటి సరఫరా ఆగిపోయింది. సోమవారం మధ్యాహ్నం 12గంటలకు కళ్యాణదుర్గం పంప్‌హౌస్ వద్ద గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈ జవహర్లాల్, డిఈ శ్రీనివాసులు, జేఈ లావణ్య, సిఐటియు యూనియన్ నాయకులు మరియు తాగునీటి కార్మికుల మధ్య చర్చలు జరిగాయి. తాగునీటి కార్మికులు ఈ రోజు సమ్మె విరమించి ప్రజలకు నీటి సరఫరా చేయాలని, రెండు, మూడు రోజుల వ్యవధిలోనే జీతాలు వేస్తామని డిఈ శ్రీనివాసులు తెలిపారు. అందుకు కార్మికులు కొంతమంది ఫేస్‌వన్ కార్మికులకు నాలుగు నెలల జీతాలు వేశారని, పేస్‌ఫోర్ రాయదుర్గం, కళ్యాణదుర్గం కార్మికులకు జీతాలువేయకుండా డిఈ శ్రీనివాసులు కక్ష సాధింపులు చేస్తున్నారని, కార్మికుల మధ్య చిచ్చు పెడుతున్నారని కార్మికులు మండిపడ్డారు. దీంతో డిఈ శ్రీనివాసులు వివరణ ఇస్తూ సమ్మె చేయని కార్మికులకు జీతాలు వేశామని, సమ్మె చేస్తున్నటువంటి కార్మికులకు జీతాలు వేయలేదని యూనియన్ నాయకులతో తెలియజేశారు. అందుకు కార్మికులు ఐదు నెలల జీతాలు, బకాయి పడ్డ పిఎఫ్ మరియు పాత బకాయి రూ.3100తమ ఖాతాలో జమ అయిన తర్వాతే మోటార్లను రన్ చేస్తామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, సిఐటియు నాయకులు దామోదర్, వన్నూరుస్వామి, రామాంజినేయులు, రమేష్, సంజప్ప, లక్ష్మినారాయణ, తాగునీటి కార్మికులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన అధికార భాషా సంఘం అధ్యక్షులు

లేపాక్షి, జనవరి 8 ప్రభాతవార్త

ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న విజయబాబు

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దుర్గా, వీరభద్రస్వామి దేవాలయాన్ని సోమవారం ఆంధ్రప్రదేశ్ అధికారభాషా సంఘం అధ్యక్షులు విజయబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చరిత్రను వివరించారు. దేవాలయంలోని శిల్పాలు, తైలవర్ణ చిత్రాల విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు. ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, నాట్యమండపంలోని శిల్పాలు, వేలాడే స్తంభం తదితర వాటి చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రపంచ ప్రసిద్ధి చెందిన నంది విగ్రహాన్ని సందర్శించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన వెంట తహశీల్దార్ బాబు, విఆర్ఒ రమేష్, తదితరులు వున్నారు.

సమగ్ర శిక్ష సిబ్బందికి ఉపాధ్యాయ సంఘం బాసట

లేపాక్షి, జనవరి 8 ప్రభాతవార్త

నగదు అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి మండల రీసోర్స్ కార్యాలయంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష లేపాక్షి మండల విద్యాధికారులు ఉపాధ్యాయ సంఘాల జెఎసి బాసటగా నిలిచింది. వారికి సోమవారం మండల కార్యాలయంలో ఆర్థిక సహకారం అందచేశారు. గత 20 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష కింద ఉన్న సిబ్బంది 26 వేల మంది 20 రోజులుగా సమ్మెలో వున్నారు. మండల రీసోర్స్ సిబ్బందికి ఒక్కొక్కరికి పది వేల రూపాయల వంతున 70 వేల రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై శెట్టూరు మండల తహశీల్దారు, విద్యుశ్శాఖ ఏఈకి వినతులు

శెట్టూరు, జనవరి 8 ప్రభాతవార్త

వినతిపత్రాలను అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మౌలిక వసతుల దృశ్య సంబంధిత తహశీల్దారుకు విద్యుత్ ఏఈఓకి సోమవారం పలు సమస్యలపై వినతిపత్రం అందించడం జరిగింది. అందులో భాగంగా శెట్టూరు మండలంలో మాదిగలు నివశిస్తున్న ప్రతి గ్రామంలో స్మశాన వాటికలు నిర్మించాలని, శెట్టూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి వాటర్‌ప్లాంట్ వెళ్లే దారిలో స్పీడ్ బ్రేకర్లు వేసి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, శెట్టూరు మండల కేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీలో ప్రమాదకరంగా కరెంటు స్తంభాలు ఉన్నాయి. వాటిని గుర్తించి వెంటనే నూతనంగా నిర్మించాలని కరెంట్ ఏఈని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ తాలూకా కో కన్వీనర్ అనుపల్లి రామన్న, శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

డైట్ ద్వితీయ సెమిష్టర్ పరీక్షలు ప్రారంభం

కొత్తచెరువు, జనవరి 08, ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మొదటి సంవత్సరం డైట్ చదువుతున్న విద్యార్థులక

03ATP08_03ATP08.qxd 08-01-2024 PM 11:01 Page 1

పాత్రికేయులపై దాడులను అరికడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- ఉరవకొండ పాత్రికేయులపై దాడి హేయమైన చర్య

- దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని తహశీల్దార్‌కు విన్నవించిన పాత్రికేయులు

పామిడి, జనవరి 08 ప్రభాతవార్త

పాత్రికేయులపై దాడులు, దౌర్జన్యాలను అరికడుతూ పత్రికా స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పామిడి పాత్రికేయుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఉరవకొండ సామాజిక సాధికార బస్సు యాత్రలో అధికారపార్టీకి చెందిన వారు అక్కడి ఓ దినపత్రిక. టివి చానల్ పాత్రికేయులపై దాడి చేయటం హేయమైన చర్య అని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేయాలని సోమవారం పామిడి పాత్రికేయులు తహశీల్దార్ సునీతాబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. పత్రికారంగం ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడుతుందిన ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పాత్రికేయులు విధులు నిర్వరిస్తూ ప్రజల సమస్యలను అధికారయంత్రాంగం ద్వార ప్రభుత్వానికి తెలియజేయటం జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజాభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులకు రాజకీయాలను ఆపాదిస్తూ దాడులు దౌర్జన్యాలకు దిగటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. రాజకీయ పార్టీలు ఏవైనప్పటికీ వాటికి సంబందించిన వార్తలను ఎలాంటి కల్మషం లేకుండా ప్రచురిస్తూ పాత్రికేయులు తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తుంటారని పత్రికారంగం లేకుంటే ఎలాంటి వ్యవస్థ మనుగడ సాధించ లేదన్నది జగమెరిగిన సత్యం అన్నారు. ఇటీవల కాలంలో పాత్రికేయులపై దాడులు దౌర్జన్యాలు అధికం అయ్యాయని ప్రస్తుతం ఉరవకొండలో అధికార పార్టీ వారు పాత్రికేయులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు మా యని మచ్చలాంటిదని అభివర్ణించారు. ఇప్పటికైనా అధికారయంత్రాంగం స్పందించి పాత్రికేయులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను అరికడుతూ ఉరవకొండ సామాజిక సాధికార బస్సు యాత్రలో పాత్రికేయులపై దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తూ మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట మైన చర్యలు చేపడుతూ పత్రికా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. దీంతో స్పం దించిన తహశీల్దార్ సునీతా బాయి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి తగు చర్యలు తీసుకుం టామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో పాత్రికేయుల సంఘం సభ్యులు గద్దల మల్లికార్జున, రౌతుల నాగరాజు, మేకల సుబ్బన్న, రాచేపల్లి శ్రీనివా సులు, పుంజా మురళీకృష్ణ, భీమాచౌదరీ, శివప్రసాద్, అబ్రహాం, కాళాపురం నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ సునీతాబాయికి వినతి పత్రాన్ని అందిస్తున్న పాత్రికేయులు

అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికలల్లో ఓటు వేయండి

జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందాం - నూతన ఫించన్ల పంపిణీలో సర్పంచ్ అంజినేయులు యాదవ్,ఎంపిటిసి గౌస్.

అనంతపురం రూరల్,జనవరి 08 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల జీవితాల్లో ఆనందం నింపడానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అందులో భాగంగానే వైఎస్సార్ ఫించన్ల కానుక రూ.3 వేలకు పెంచారని సర్పంచ్ అంజినేయులు యాదవ్,నాయకులు పేర్కొన్నారు.సోమవారం అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచాయితీలో నూతన రూ.3 వేల పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ అంజినేయులు యాదవ్,ఎంపిటిసి గౌస్ హజరైయ్యారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ సిఎంవైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి అవ్వతాతలకు, అక్కచెల్లెమ్మలకు,వికలాగులకు ప్రతి సంవత్సరం రూ.250 పెంచుతూ ఫించన్‌ను రూ.3వేలకు పెంచుతానని మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను రూ.3 వేలకు పెంచి మాట తప్పని మడమతిప్పని నాయకుడుగా నిలిశారన్నారు.గత టిడిపి హయంలో పింఛన్లు కేవలం వెయ్యి రూపాయలు ఇచ్చేవారని కాని వైఎస్సా ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫించన్లను 2వేలకు పెంచి ప్రతి సంవత్సరం రూ.250 చోప్పున పెంచుతూ ఈ ఏడాది పింఛన్‌ను రూ.3వేలు ఫించన్‌దారులకు అందివడం జరుగుతుందన్నారు. టిడిపి పాలనలో రాచానపల్లి పంచాయితీలో అరకోరగా ఫించన్లు పంపిణీ చేసేవారని కాని జగన్‌మోహన్ ప్రభుత్వం వచ్చిన తరువాత 55 నెలల్లో 808 ఫించన్లను ఫించన్ దారులకు అందివ్వడం జరుగుతుందన్నారు.టిడిపి పాలనలో నూతన ఫించన్లు రావాలంటే ఎవరైన మరణిస్తే తప్ప నూతన ఫించన్లు వచ్చేవి కాదని అది కూడా జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే ఫించన్లలు వచ్చేవని కాని ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎవరి సిఫారసులు లేకుండా అర్హత ఉంటే చాలు కులం, మతం, పార్టీలు చూడకుండా సచివాలయ,వలంటర్లీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల ఇంటీ వద్దకు చేర్చడం జరుగుతుంద న్నారు. రాచానపల్లిలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహయ సహకారాలతో రోడ్లు,డ్రెనేజీల నిర్మాణం కోసమే రూ.4 కోట్ల వరకు ఖర్చుచేసి పంచాయితీలో అభివృది ్ధపథంలో ముందుకు తీసుకపోవడం జరిగి ందన్నారు. సిఎం జగన్‌మోహ న్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా చేసుకుం దామన్నారు.మంచి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు.రాష్ట్రంలో జగన్‌మో హన్‌రెడ్డి ముఖ్యమంత్రాగా ఉంటేనే మన జీవితాలు బాగుపడతాయన్నారు. అనంతరం వారు నూతన ఫించన్‌లను ఫించన్‌దారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సూర్య నారాయణరెడ్డి,పీఏసి చైర్మన్ జయ కృష్ణారెడ్డి,ఉప సర్పంచ్ వరలక్ష్మి, నాయకులువై.రామకృ ష్ణారెడ్డి, యు. బాలకృష్ణ, పి.రామ్మోహన్,ఆర్. రామాంజినేయులు,సచివాలయ ఉద్యోగులు రజిత, రూపా,వార్డు సభ్యులు, నాయకులు,కార్యకర్తలు, వలంటర్లీ,ఫించన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

రాచానపల్లిలో నూతన ఫించన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉపాధీ హామీ పథకంలో చేపట్టీన ప్రతి పనిని క్షేత్రస్థాయిలో పరిశీలించాం

పిడి వేణుగోపాల్,ఏపిడి సుధాకర్,డివిఓ రమణారెడ్డి.ఎంపిడిఓ వై.పుల్లయ్య.

అనంతపురం రూరల్, జనవరి 08 ప్రభాతవార్త:

ఉపాధీ హామీ పథకంలో చేఎట్టీన ప్రతి పనిని క్షేత్రస్థా యిలో పరిశీలించామని పిడి వేణు గోపాల్,ఏపిడి సుధాకర్, డివిఓ రమణారెడ్డి, ఎంపిడిఓ వై.పుల్లయ్య తెలిపారు.అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం అధికారులు నిర్వహించి 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి 31 వరకు రూరల్ మండలంలో చేసిన పనులకు సంబందించిన విషయాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక రూపంలో సమావేశంలో సామాజీక తనిఖీ బృందం జిల్లా అధికారులు, సామాజిక తనిఖీలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వరలక్ష్మి ,వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు కెపి.సోమశేఖర్‌రెడ్డి, సందీప్‌యా దవ్, ఏపిఓలు చంద్రకళ, ఎర్రమ్మ,జెఈ శ్రీనివాసరెడ్డి,చాట్ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

సామాజీక తనిఖీలో మాట్లాడుతున్న ఎంపిడిఓ వై.పుల్లయ్య.

అన్నివర్గాల ఆర్థికాభివృద్ధి ఘనత జగన్మోహన్‌రెడ్డిదే

- గుంతకల్లు సామాజిక సాధికార బస్సుయాత్రను జయప్రదం చేయండి - జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి.

పామిడి, జనవరి 08 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్నివర్గాలకు ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున ్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని పామిడి జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జరుగ నున్న సామాజిక సాధికార బస్సుయాత్రను జయప్రదం చేయాలని జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభా మధుసూదన్‌రెడ్డి సోమవారం 'ప్రభాతవార్త' ద్వార కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భవిం చిందని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభి వృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజలధరికి చేరుస్తుండటం ద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. జగనన్నతోనే ప్రజాభ్యున్నతి సాధ్యమని రాష్ట్రాన్ని ఆదర్శవం తంగా తీర్చి దిద్దటమే ఆయన లక్ష్యం అన్నారు. అటు పార్టీ ఇటు ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు సముచిత స్థానాన్ని కల్పిస్తూనే కులాల వారిగా కార్పోరేషన్లను నెలకొల్పి ఆయావర్గాల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారని తెలియజ ేశారు. సామాజిక సాధికార బస్సుయాత్రకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి రాబోవు ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమన్న సత్తాను చాటిచెప్పాలని జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధు సూదన్‌రెడ్డి కోరారు.

లావనూరు శోభా మధుసూదన్‌రెడ్డి

సాయి విజ్ఞాన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహజంచారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు ఎంపి. శ్రీని వాసులు, సి.కరుణాకర్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్‌లు పాల్గొన్నారు. ముందుగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. అందరికీ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంక్రాంతి విశిష్టతను తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థులు గోదా దేవి లా, సంక్రాంతి లక్ష్మీలా, తయారై తల్లిదండ్రులు కూడా ఇందులో పాల్గొ న్నారు. తర్వాత భోగి మంటను వెలిగించి తీర్థప్రసాదాలు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని ముగించారు.

సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

పరిటాల శ్రీరామ్ పాదయాత్రకు మద్దతు తెలిపిన దండు

శింగనమల,

జనవరి 8 ప్రభాతవార్త

ధర్మవరం నియోజకవర్గ ఇనచార్జ్ పరిటాల శ్రీరామ్ చేప ట్టిన పాదయాత్రకు సోమవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు హా జరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పరిటాల శ్రీరామ్‌ను గజమాలతో సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, బెస్త నారాయణస్వామి, తలారి తిప్పన్న, ఆకులేడు పవన్, సతీష్‌రాయల్, రంగస్వామి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పరిటాల శ్రీరామ్‌ను గజమాలతో సన్మానిస్తున్న పరిటాల శ్రీరామ్

కెఎస్ఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని అవినీతి అక్రమాలపై విచారణ జరిపంచాలి

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

అనంతపురం నగర పరిధిలో ఉన్న కెఎస్ఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను విధుల నుంచి తొలగించి కోట్ల రూపా యల విద్యార్థుల సొమ్మును కాపాడాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు రమణయ్య, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. కెఎస్ఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ చేస్తున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతి చిన్న విషయానికి నగదుతో ముడిపట్టి విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులతో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుని విద్యార్థుల సొమ్మును కాపాడాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ ఎఫ్‌గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకట్ నాయక్ ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

జెసి కేతన్‌గార్గ్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నేతలు

గాడితప్పిన జిల్లా విద్యాశాఖ అడ్మినిస్ట్రేషన్...!

మూడేళ్లకు పైగా ఫారిన్ సర్వీసులోనే ఇద్దరు ఉద్యోగులు - మాతృశాఖకు రిప్యాట్రేషన్ చేయాలని డీఈవో,ఆర్జేడీలకు అర్జీలు - అయినా స్పందించని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

ఆ శాఖ జిల్లా కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ గాడి తప్పింది. మూడేళ్లకు పైగా ఫారిన్ సర్వీసులో కొనసాగుతున్న ఇద్దరు ఉద్యోగులను మాతృశాఖకు బదిలీ (రిప్యాట్రేషన్) చేయడానికి కనీసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.

అనంతపురం జిల్లా విద్యాశాఖ మోడల్ స్కూల్ విభాగంలో ఫారిన్ సర్వీస్ కింద సీనియర్ అసిస్టెంట్ సూర్యనారయణరెడ్డి గత నాలుగున్న సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఆయన ప్రస్తుతం డిప్యూటేషన్ మీద అనంతపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెం:1లో పనిచేస్తున్నారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ మోడల్ స్కూల్ విభాగంలో ఫారిన్ సర్వీస్ కింద సీనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్ రావు గత మూడేన్నర సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఈయనకు ఇటీవల కాలు విరగడంతో సరిగ్గా నడవలేని స్థితిలో ఉన్నారు. పైగా ఆయనే అనారోగ్యంతో ఉన్న తన తల్లి, మానసిక వ్యాధితో బాధపడుతునన తన చెల్లిని చూసుకోవాల్సి వుంది. ఫారిన్ సర్వీస్ నిబంధనల ప్రకారంగా ఒక ఉద్యోగి ఫారిన్ సర్వీస్‌లో మూడేళ్ల కంటే ఎక్కువ రోజులు పనిచేయకూడదు. ఒక వేళ ఆ ఉద్యోగిని ఫారిన్ సర్వీసులో కొనసాగించాలంటే అధికారులు మూడేళ్ల ముందే ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి వుంది. ఒకవేళ రిప్యాట్రేషన్ చేయాలంటే ఆ ఉద్యోగిని మూడేళ్ల లోపు మాతృశాఖకు రిప్యాట్రేషన్ చేయాల్సిన బాధ్యత కూడా విద్యాశాఖ అధికారులపై వుంది. కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు ఆ ఇద్దరు ఉద్యోగుల విషయంలో ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడం వలన నేటికి ఫారిన్ సర్వీసులోనే ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా కొనసాగిస్తుండటం గమనార్హం. అనంతపురం జిల్లాలో ఫారిన్ సర్వీస్‌లో పనిచేస్తున్న క్లర్క్ తనను మాతృశాఖకు రిప్యాట్రేషన్ చేయాలని ఈనెల 3న డీఈవోకు అర్జీ ఇవ్వడం జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లాలో ఫారిన్ సర్వీస్‌లో పనిచేస్తున్న క్లర్క్ తనను మాతృశాఖకు రిప్యాట్రేషన్ చేయాలని గత ఎడాది అక్టోబర్‌లో డీఈవోకు ఒక సారి అర్జీ ఇవ్వడం జరిగింది. కానీ డీఈవో స్పందించలేదు. దీంతో ఆ క్లర్క్ గత ఎడాది నవంబర్ లో ఆర్జేడీకి అర్జీ ఇవ్వడం జరిగింది. అందుకు ఆర్జేడీ స్పందించి ఆ క్లర్క్‌కు ఫారిన్ సర్వీస్ మూడేళ్లు పూర్తి అయినందుకు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి రిప్యాట్రేషన్ చేయాలని డీఈవోకు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు అప్పటికి స్పందించకపోవడంతో ఆ క్లర్క్ రెండో సారి ఈనెల 3న ఆర్జేడీకి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అధికారులు ఇద్దరు ఉద్యోగులను రిప్యాట్రేషన్ చేయడానికి ఫైల్ తయారు చేసి, ఉమ్మడి జిల్లా విద్యాశాఖ కార్యాలయాలు, డైట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లను విల్లింగ్ అడగాలి. ఒకవేళ ఎవరు విల్లింగ్ ఇవ్వకపోతే జూనియర్లకు ఆర్డర్ ఇచ్చి వారి స్థానంలో ఆ ఇద్దరికి పోస్టింగ్ ఇవ్వాల్సి వుంది. కానీ ఆ ఇద్దరు ఉద్యోగులను జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేయడానికి రానివ్వకుండా కొందరు కింద స్థాయి అధికారులు కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి ఫారిన్ సర్వీస్ మూడేళ్లు పూర్తి చేసుకున్న ఆ ఇద్దరు ఉద్యోగులను మాతృశాఖకు రిప్యాట్రేషన్ చేయాలని పలువురు విద్యాశాఖ సీనియర్ అసిస్టెంట్లు కోరుతున్నారు. ఈ విషయంపై వివరణ అడగడానికి వార్త విలేఖరి డీఈవోకు ఫోన్ చేయగా...ఓకే చూస్తామని సమాధానం ఇచ్చారు.

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం (ఫైల్)

అవసాన దశలో ఉన్న ఇతిహాస స్థలాల సంరక్షణ జరగాలి

- కర్ణాటక ఇతిహాస అకాడమీ జిల్లా అధ్యక్షుడు టి.హెచ్.ఎం.బసవరాజు

బళ్లారి, జనవరి08, ప్రభాతవార్త; నాటి చరిత్ర ఆనవాళ్లుగా ఉన్న శతాబ్దాల తరబడి మానవుడి జీవన చరిత్ర, స్థితిగతులు తెలిపే ఇతిహాస స్థలాలు, స్మారకాల సంరక్షణ అత్యావశ్యకమని కర్ణాటక కర్ణాటక ఇతిహాస అకాడమీ జిల్లా అధ్యక్షుడు టి.హెచ్.ఎం.బసవరాజు తెలిపారు. నగరంలోని కోటమల్లేశ్వర దేవస్థానంలో స్థానిక మదర్‌థె రిస్సా సేవా కల్చరల్ ట్రస్ట్, కన్నడ-సంస్కృతికశాఖల సయుక్తాధ్వర్యంలో సాంస్కృతిక సంక్రాంతి ఉత్సవం ప్రారంభించి మాట్లాడారు. బళ్లారి నగరం మధ్యలో గల ఏకశిలకొండ వద్ద ఉన్న కోట మల్లేశ్వర దేవస్థానం ఉన్నదని, కొండపై కోటను ఆనాడు పాలేగాళ్ల పాలనలో హండే హనుమప్పనాయక్ విజయనగరరాజుల కాలంలో బళ్లారి కోట ప్రాకారాన్ని నిర్మించాడు. బళ్లారి కోట ప్రాంతంలోని మల్లేశ్వర దేవస్థానం ఇతిహాస ప్రసిద్ధమైనదని, ఎన్నో శతాబ్దాల చరిత్ర ఈ దేవస్థానానికి ఉన్నదన్నారు. జిల్లాలో పురాతన దేవాలయాలు, చర్చిలు, మసీదులు, కోటలు, శాసనాలు, చెరువులను కాపాడే నేపథ్యంలో మనమంతా కార్య ప్రవృత్తులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకుడు, దళిత నాయకుడు ముండ్రగి నాగరాజ్ మాట్లాడుతూ బుద్ధ, బసవ, అంబేడ్కర్ తత్వ సిద్ధాంతాలను తెలియజెబుతూ అందరూ వాటిని నిత్య జీవితంలో అనుసరించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రవి చేళ్లగుర్కి మాట్లాడుతూ హెచ్చు సంఖ్యలో పిల్లలు హాజరై బళ్లారి ఇతిహాసానికి సంబంధించి సమాచారం తెలుసుకుంటు ండడం సంతోషదాయక మన్నారు. ఈ సందర్భంలో యశోద బృందంచే సామూహిక నృత్య ప్రదర్శన, సురేంద్ర బృందంచే బుద్ధ, బసవ, అంబేడ్కర్‌ల సిద్ధాంతాలు తెలిపే పిల్లల నాటక ప్రదర్శన, రేణకాచే భావ గీతాల గానాలాపన జరిగింది. వేదికపై ప్రముఖ రంగస్థల కళాకారులు కె.జగదీష్, సుబ్బన్న, సిద్ధరామప్ప, యేసు, గాయత్రి, రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సంక్రాంతి ఉత్సవం కార్యక్రమంలో కర్ణాటక ఇతిహాస అకాడమీ జిల్లా అధ్యక్షుడు టి.హెచ్. ఎం.బసవరాజును సన్మానిస్తున్నప్పటి దృశ్యం

సికే నాయుడు అండర్-23 బీసిసిఐ టోర్నమెంట్‌లో ఎం.కె.దత్తారెడ్డి సెంచరి - కె.మధు ఆచారి,ఏడిఏ సెక్రటరీ

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 8,ప్రభాతవార్త: అనంతపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఏసిఏ వర్సెస్ గోవా అండర్-23 పురుషులు 8 జనవరి 2024 మచ్చా దత్తారెడ్డి అద్భుత సెంచరి 86 బుంతుల్లో 7 సిక్సర్లు,7 పోర్లు బాదాడు.గోవా జట్టుతో సికే నాయుడు అండర్-23 అంతర్ రాష్ట్ర క్రికెట్ మ్యాచ్ సిఎవైడి మరియు ఏసిఏ ఆధ్వర్యంలో వైయస్సార్ ఏసిఏ కడప స్టేడియంలో బీసిసిఐ సికె నాయుడు అండర్-23 అండర్ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఆంధ్ర వర్సెస్ గోవాను నిర్వహిస్తుంది.దినిలో రెండవ రోజు అనంతపురం జిల్లాకు చెందిన మచ్చా దత్తారెడ్డి అద్భుతమైన బ్యాటింగ్‌తో కేవలం 86 బంతుల్లో 102 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.ఆంధ్ర జట్టు తోలి ఇన్నింగ్స్‌లో కేవలం 4 వికెట్ల నష్టానికి 606 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లెర్ చేసింది.గోవా జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఆంధ్ర జట్టు 2వ రోజు ఆటలో గోవా బౌలర్లను ఆకట్టుకుంది.

మచ్చా దత్తారెడ్డి

క్రికెట్ ఆటగాళ్లుకు టీషర్ట్స్‌ను పంపిణీ చేసిన రమణారెడ్డి

ఆత్మకూరు,

జనవరి 8 ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం..ఆంధ్ర పోటీలల్లో పాల్గొంటున్న సనప గ్రామానికి చెందిన క్రికెట్ ఆటగాళ్లుకు ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి టీషర్ట్సు ను ఉచితంగా పంపిణీ చేశారని హైస్కూల్ హెడ్‌మాష్టర్ నుధ తెలియజేశారు.ఈ సందర్భ ంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆటగాళ్లను ప్రోత్సహిస్తే ప్రతి ఆటగాడు తమ ఆటలో ఉన్నతమైనా ప్రతిభను కనపరుస్తారని పేర్కొన్నారు.ఆటగాళ్లుకు దుస్తులను పంపిణీ చేసిన గణిత ఉపాధ్యాయుడు రమణారెడ్డిను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినం దించారు.ఈ కార్యక్రమంలో పిడి నాగరాజు, క్రికెట్ ఆటగాళ్లు, గ్రామస్తులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆటగాళ్లుకు టీషర్టులను పంపిణీ చేసిన ఉపాధ్యాయులు

ఏసిఏ అండర్-14 సౌత్ జోన్‌కు ఎంపికైన అనంతపురం క్రీడాకారులు

- కె.మధు ఆచారి,ఏడిఏ సెక్రటరీ

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 8,ప్రభాతవార్త: అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏసిఏ అండర్-14 సౌత్ జోన్‌కు కె.సంజయ్, తన్మయి, టి.కిరణ్ కుమార్‌లు ఎంపికయ్యారు.2024 జనవరి 10 నుంచి 14వ తేది వరకు గుంటురులోని పెరచర్లలో జరిగే ఏసిఏ అండర్-14 ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనెందుకు అంధ్ర సౌత్‌జోన్ అండర్-14 బాలుర జట్టుకు ఎంపికయ్యారు.నార్పలకు చెందిన కె.సంజయ్ రైట్ ఆర్మ్ మీడియం పేస్ బోలర్ 4 మ్యాచ్‌లలో 8 వికెట్లు తీశాడు.అనంతపురంకు చెందిన తన్మయి కార్తికరెడ్డి ఆల్ రౌండర్ రైట్ హాండ్ మిడిలాడర్ బ్యాటర్ మరియు రైట్ ఆర్మ్ మాడియం పేస్ బౌలర్ ఇంటర్ డిస్ట్రిక్ మ్యాచ్‌లలో 7 వికెట్లు మరియు 65 పరుగులు సాధించాడు.అనంతపురంకు చెందిన టి.కిరణ్ కుమార్ రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్నర్ ఇంటర్ డిస్ట్రిక్ మ్యాచ్‌లలో 10 వికెట్లు సాధాంచాడు.ఇంటర్ జోనల్ మ్యాచ్‌లకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.

మినర్వా పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

స్థానిక అశోక్‌నగర్‌లోని మనర్వా పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థినులు పాఠశాల

04ATP08_04ATP08.qxd 08-01-2024 PM 10:43 Page 1

జగ్జీవన్‌రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళదాం..!

- విగ్రహావిష్కరణ సభలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె.ప్రకాష్
- ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్దనుండి ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, డప్పు కళాకారుల ప్రదర్శన

ఉరవకొండలో కొనసాగిన ఎంఆర్‌పీఎస్ భారీ ఉరేగింపు దృశ్యం

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త

జగ్జీవన్‌రామ్ ఒక జాతికే నాయకుడు కాదని ఆయన జాతీయ నాయకుడని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళదామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.కె.ప్రకాష్ పిలు పునిచ్చారు. పట్టణంలో క్లాక్‌టవర్ కూడలిలో ఎంఆర్ పీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమర యోధు లు, దివంగత మాజీ ఉప ప్రధాని, సంఘ సంస్కర్త బాబు జగ్జీ వన్‌రామ్ విగ్రహాన్ని ఎంఆర్‌పీఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతి నిధు లతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్ పీఎస్ అధికార ప్రతినిధి హెచ్.అక్కులప్ప ఆధ్వ ర్యంలో జిల్లా అధ్యక్షుడు యం.రాజు, ప్రధాన కార్యదర్శి కౌకు ంట్ల రవి అధ్యక్షతన అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వై.విశ్వే శ్వరరెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ సుదీ ర్ఘమైన రాజకీయ చరిత్ర కల్గిన మహో న్నతమైన వ్యక్తని ఆయన 40 సంవత్స రాలపాటు పార్లమెం టేరియన్‌గా, ఉప ప్రధానిగా, రక్షణ, వ్యవసా యశాఖ మంత్రులుగా కీలకమైన పదవులను అలంకరించి పరిపాలన దక్షుడిగా గుర్తింపు పొందా రన్నారు.

దళితుల హక్కు ల కోసం పోరాడి, కుల అంతరాల ను రూపుమాపడానికి ఎంతో కృషి చేశార న్నారు. జగ్జీవన్‌రామ్ కుమార్తె మీరాబాయి పార్లమెంటు స్పీకర్‌గా మంచిపేరు సంపాధించుకు న్నారన్నారు. అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, పూలే ఆశయాలను నేడు ముఖ్య మంత్రి వైఎస్ జగన్ ముందుకు తీసుకెళు తున్నారని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభ్యు న్నతికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా 19వ తేదిన విజయవాడలో 120 అడుగుల అంబేద్కర్ విగ్రహం స్మృతి వనాన్ని సీయం ఆవిష్కరిస్తున్నారని పెద్దఎత్తున తరలివచ్చి జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అంతకు ముందు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంవద్ద నుండి ఎంఆర్‌పీఎస్ ఆధ్వ ర్యంలో డప్పు కళాకారుల ప్రద ర్శనల నడుమ భారీ ఊరేగింపు కొనసా గింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏ.సి. పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ యం.నరసింహులు, కౌకుంట్ల సర్పంచ్ యస్. అంజలి, విగ్రహ దా త ఇంద్రావతి సురేంద్ర, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి దాసు, కార్యదర్శి ఈశ్వరయ్య, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్ప గిరి లక్ష్మినారాయణ, యువసేన అధ్యక్షులు గండికోట లక్ష్మన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.సి. సుంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు యం.చెన్నకేశవులు, డివిజన్ అధ్యక్షులు తిమ్మరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బి.టి.పి.గోవిందు, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, మాజీ ఎంపీపీలు ఏ.సి. ఎర్రిస్వామి, ప్యాపిలి తిప్ప య్య, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం. బసవరాజు, యం. వరప్రసాద్, గందం శివ, ఎంఆర్‌పీఎస్ తాలుకా గౌరవాధ్యక్షులు యం. గంగా ధర, తాలుకా అధ్యక్షులు జె.చెన్నప్ప, కార్యదర్శి కౌకుంట్ల సురేష్, డివిజినల్ నాయకులు వెలిగొండ ఓబన్న, నియోజకవర్గ నాయకులు రాయంపల్లి వెం కటేష్, యం.రామాంజినేయులు, యం. మల్లి కార్జున, యం.మల్లప్ప, యం.రామన్న తదితరులు పాల్గొన్నారు.

మైనార్టిలను నిలువునా మోసగించిన జగన్... మాజీ మంత్రి కాలవ

39వ సెల్ఫీని దిగుతున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, జనవరి 08 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలో జగన్ పాలనలో మైనార్టీల అభివృద్ధి పూర్తి గా ఆగిపోయిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా డి.హీరేహాళ్ మండల కేంద్రంలో అర్ధాంతరంగా ఆగిపోయిన షాది మహాల్ వద్ద సోమవారం ఆయన 39వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో డి.హీరేహాళ్ శివార్లలో రూ.30లక్షలతో మైనార్టి షాదిమహాల్ నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. కణేకల్లులో కూడా టిడిపి హయాంలో ప్రారంభించిన భవన నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపో యిందన్నారు. అదే విధంగా రాయదుర్గం పట్టణంలో దాదాపు రూ.70 లక్ష లతో భూమి చేసిన షాది మహాల్ నిర్మాణాన్ని కూడా వైసిపి ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. తమ హయాంలో నిధులు మంజూరు చేసి ప్రారంబి. ంచిన భవన నిర్మాణాలను పూర్తి చేయకుండా మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి వైసిపి తూట్లు పొడుస్తోందన్నారు. మైనార్టీ ఓట్లు దండుకొని గద్దెనెక్కిన జగ న్‌రెడ్డి ముస్లింలకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. టిడిపి హయాంలో ప్రారంభించిన అభివృద్ధి కార్య క్రమాలను ఎందుకు పూర్తి చేయ డం లేదని ప్రశ్నించారు. కొత్తవి తీసుకురా రు, ఉన్నవి పూర్తి చేయలేని చెత్త ప్రభుత్వం వైసిపిదేనన్నారు. రాయదుర్గం మండలం కెంచా నపల్లి గ్రామంలో షాది మహా ల్ నిర్మాణాన్ని పూర్తి చేశామని గుర్తు చేశారు. నియోజక వర్గం వ్యాప్తంగా మసీదుల్లో మౌలిక వసతులకు కూడా ప్రత్యేక నిధులు మంజూరు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కు తుందన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన మైనార్టీల ప్రగతి పనులు మళ్లీ చంద్రబాబు పాల నతోనే ముందుకు సాగుతాయన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభి వృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మైనార్టీల బాగు గురించి ముస్లీం సోదర సోదరీమణులు ఆలోచన చేసి తెలుగుదేశం పార్టీని బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పక్కదారి పడుతున్న శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి బియ్యం..?

- దేవాలయ సిబ్బంది చేతివాటం..సూత్రదారి ఈఓనే అని ఆరోపిస్తున్న గ్రామస్తులు

రెండు వాహనాలల్లో దేవుని బియ్యం బస్తాలును తరలిస్తున్న దృశ్యం

ఆత్మకూరు, జనవరి 08 ప్రభాతవార్త

కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంగా పిలువబడుతున్న శ్రీ సుబ్రమ ణ్యేశ్వరస్వామిని దర్శించుకునేందుకు అనేక ప్రాంతాలను నుండి భక్తులు విరివిగా తరలి వస్తుంటారు. భక్తాదులు తమ మొక్కుబడులను చెల్లిం చుకో వటం ద్వార కొందరు నగదు మరి కొందరు వస్తువులు ఇంకొందరు అన్న దా నం కోసం బియ్యం బస్తాలను ఇస్తుండటం ఆనవాయితీగా వస్తుందన్న అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. అయితే భక్తాదులు తమ మొక్కు బడులను చెల్లించుకోవటంలో భాగంగా దేవాలయానికి ఇచ్చిన బియ్యం పక్క దారి పడుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దేవాలయ సిబ్బంది చేతి వా టం అధికమైన క్రమంలో బియ్యం పక్కదారి పట్టడానికి అసలు సూత్రదారి ఆలయ కార్యనిర్వాహణాధికే ప్రధాన కారణం అన్నది పలువురి వాదన. వివ రాల్లోకి వెళ్తే.. మండల పరిధిలని అనేక దేవాలయాల్లో సిబ్బంది తమ చేతి వాటాన్ని చూపిస్తున్నాన్న విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ప్రతి ఆది, మంగళవారాల్లో దేవాలయానికి జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి మొక్కుబడులను చెల్లించుకుంటుంటారు. భక్తులు మొక్క బడుల క్రమంలో దేవాలయంలో అన్నదానం కోసం ఇచ్చిన బియ్యం బస్తా లను సోమవారం ప్రవేట్ వ్యక్తులు అక్రమంగా తరలించా రని గ్రామ స్థులు వాపోతున్నారు. భక్తులు వారి కోరికలు నెరవేరడానికి లేదా మొక్కిన మొక్కలు చెల్లించుకోవాడానికి,మనశ్శాంతికి ఆరోగ్య సమస్యలు మెరుగు పరచుకోవడానికి మెక్కిన మొక్కలకు దేవాలయంలో భక్తులు భక్తి మార్గంలో దేవునికి ఎంతో కొంత నగదు రూపంలో కాని వస్తు రూపంలో కాని కానుకలు అందజేస్తుం టారు.కొందురు భక్తులు కానుకలను సిబ్బందికి ఇచ్చి రశీదులు తీసుకోకుండా నమ్మకంతో దేవునికి చెందుతాయని అనుకుంటారు. కానీ ఇక్కడే అవినీతి పాల్పడే అక్రమాలు చోటు చేసుకున్న ఘటనలు జరిగే అవకాశాలు లేకపోలే దు. దేవాశాఖ అధికారులు దేవాలయాలపై పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బం ది అవినీతికి పాల్పడుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తపరిచారు.అర్చన పేరు తో టికెట్లు,ప్రత్యేక పూజల పేరుతో అధికంగా నగదును దండ ఒకోవ డం, అద్దెకు రూంలు ఇస్తూ వాటికి రశీ దు రూపంలో నగదు జమ చేయక.? కూడా భక్తుల సొమ్మును దోచుకుంటున్నారు. పంపనూరులో వెల సిన సుబ్రమణ్యేశ్వర స్వామికి భక్తులు సమర్పించిన బియ్యంను పంపనూరుకు చెందిన ఒక వ్యక్తి, ఒక వ్యక్తి పేరు చెప్పి స్వామి వారి బియ్యం ను సుమారు 70 క్వింటాలును వాహనంలో తీసు కెళ్లినట్లు పంపనూరుకు చెందిన గ్రామ స్తులు విలేఖర్లుకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యంను తీసుకెళ్ళె విషయం ఆలయ కమిటీ తెలిసిదా,లేదా అనేది తెలి యాల్సి వుందన్నారు.గతంలో స్వామి వారిని దర్శించుకొనుటకు వచ్చే భక్తుల కు అన్నదానం చేసేవారు.ఇప్పుడు ప్రవేట్ వ్యక్తుల కనుసైగులల్లో నడుసు ్తందని,దీంతో భక్తులు తీవ్ర అసహనానికి గురైతున్నారని గ్రామస్తులు తెలియ జేశారు.దేవాలయంలో ప్రత్యేక పూజల పేరునా,హోమాల పేరుతో అలయ సిబ్బంది భక్తులతో అంతులేని నగదును దండుకుంటున్నారనే విమర్శలు విని పిస్తున్నాయి.ఈఓ అక్కిరెడ్డి సమక్షంలోనే స్వామి వారి బియ్యం వెళ్లడం కొస మెరపు.బియ్యం పక్కదారిపై అలయ పాలనాధికారిని వివరణ అడగగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం ప్రవేట్ వ్యక్తులు చూసుకుంటున్నారని, అది దేవదాయాశాఖకు చూసుకోవడం లేదని ఈఓ అక్కిరెడ్డి తెలియపరిచారు.

ఉల్లికల్లు చిన్న చౌడప్ప హత్య కేసులో నలుగురికి జీవత ఖైదు

అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ శింగనమల మండలం, ఉల్లికల్లు గ్రామం ఎస్సీ కాలనీలో జరిగిన పాలాకుల చినన చౌడయ్య అలియాజ్ చౌడప్ప హత్య కేసులో పాలాకుల సూర్యనారాయణ (ఎ1), పాలకుల పెద్దన్న (ఎ2), పాలాకుల రామాంజినేయులు (ఎ3), పాల కుల రామాంజినమ్మ (ఎ5)లకు జీవత కాలపు కఠిన కారాగార శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. ఈపై ముద్దాయిల తల్లి అయిన పాలకుల సాల మ్మపై నేరం రుజువు కానందున ఆమెపై కేసు కొట్టి వేయడం జరిగింది. ఈ కేసులో సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఛార్జి షీటు దాఖలు చేశారు. ప్రాసిక్యూ షన్ తరుపున రాచమల్లు హరినాథ్‌రెడ్డి వాదించారు. శింగ నమల పోలీస్ కానిస్టేబుల్ సుంకన్న సాక్షులను తీసుకురావడంతో ప్రత్యేక చొరవ చూపారు. ఈ సంరద్భంగా వారిని జిల్లా ఎస్‌పి అభినందిం చారు. కేసు పూర్వ పరాల్లోకి వెళ్తే.. శింగనమల మండలం, ఉల్లికల్లు గ్రామంలోని ఎస్‌సి క ఆలనీ ఆది, ఈ కేసులో మృతిచెందిన చిన్న చౌడప్ప అలియాజ్ చైదయ్యకు, హత్య చేస ిన ముద్దాయిలు పాలాకు సూర్యనా రాయణ, పెద్దన్న, రామాంజినే యు లు, రామాంజినమ్మ స్వయానా పెదనాన్న కుమారులు, కూతురు సాలమ్మ స్వ యానా మృతునికి పెద్దమ్మ. ఎస్సీ కాలనీలో మృతుని అన్న పాలాకుల ఆది నారాయణ ఇల్లు ఈ హత్య కేసులోని ముద్దాయిల అక్క అయిన రామా ంజినమ్మ ఇల్లు పక్కపక్కనే ఉన్నాయి.

ఇళ్ల దగ్గర ప్రతి చిన్న విషయా నికి రామాంజినమ్మ, పాలాకుల ఆదినారాయణ భార్య శ్యామలతో గొడవ పడేది. చాలా సార్లు పెద్ద మనుషులు చెప్పినప్పటికీ, రామాంజినమ్మలో ఎ లాంటి మార్పు రాలేదు. ఆ విషయంగా శింగనమల పోలీస్‌స్టేషన్‌లో ఇరు పక్షాలు కేసు కూడా పెట్టుకున్నారు. 11/02/2018 సాయంత్రం 5 గంటల సమయం లో ఇంటి వద్ద పేడ అలుక్కొనే విషయంలో రామాంజినమ్మ, శ్యామలతో గొడవ పడింది. ఆ విషయమై శ్యామల, ఆమె భర్త నారాయణ, రామాంజి నమ్మను తిట్టడం జరిగింది. అదే విషయాన్ని రామాంజినమ్మ తన తమ్ముల్లు అయిన పాలాకుల సూర్యనారాయణ, రామాంజినేయులు, పెద్దన్న లకు తల్లి సాలమ్మకు చెప్పి, ఈరోజు వాళ్లను ఏదో ఒకటి చేయక పోతే నేను అక్కడ ఉండలేను అని తన తమ్ముళ్లను, అమ్మను రెచ్చగొట్టగా, సుమా రు 7 గంటల సమయంలో వారందరూ కొడవండ్లు, కట్టె, రోకలిబండ తీసు కొని ఆదినారా యణ, శ్యామల వారి ఇంటి ముందర రోడ్డుపై నిలబడుకొని ఉండగా, ఆది నారాయణను కొడవండ్లతో, రోకలిబండలతో సూర్యనారాయణ, పెద్దన్న, రామాంజినేయులు నరుకు చుండగా, ఆదినారాయణ భార్య శ్యామల అడ్డం రాగా, ఆమెను కడుపులో సాలమ్మ కొట్టినది. అంతలో వారిని అడ్డుకు నేందు కు ఆదినారాయణ తమ్ముడు పాలాకుల చిన్న చౌడప్ప అలియాజ్ చౌడ య్య అడ్డురాగా, అతనిని కొడవలితో నరికి, రోకలి బండతో కొట్టడంతో కింద పడినాడు. అంతలో చిన్న చౌడప ్ప భార్య అడ్డం రాగా ఆమెను పక్కకు దొబ్బి, కొంద పడిన చిన్న చౌడప్పను సూర్యనారాయణ, రామాంజినేయులు, సాల మ్మలు అతని కాళ్లు, చేతులు గట్టిగా పట్టుకొనగా, పెద్ద కొడవలితో చిన్న చౌడ ప్ప గొంతుకోసినారు. చౌడప్ప అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన ఆదినారాయణను, శ్యామలను ఆసుపత్రిలో చేర్పించారు. పాలకుల ఆదినా రాణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, శింగనమల పోలీసులు సిఆర్ నెంబర్ 24/2018గా సెక్షన్ 324, 307, 302, 109 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి, సెక్షన్ 25(1/3)(బి) ఆర్మ్స్ యాక్ట్ ప్రకారంగా కేసు నమోదు చేసి, దర్యాప్తు జరిపి అప్పటి సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఛార్జిషీట్ దాఖలు చేశారు. అది ఎస్సీ 17/2021గా జిల్లా ప్రధాన కోర్టులో ప్రాసిక్యూషన్ తరపున 10 మంది సాక్షులను విచారించగా, ముద్దాయిలు పాలాకుల సూర్యనారాయణ (ఎ1), పెద్దన్న(ఎ2), రామాంజినేయులు (ఎ3), రామాంజినమ్మ (ఎ5)లపై నేరం రుజువు కావడంతో సూర్యనారాయణకు రెండు జీవిత కాలాల శిక్ష, పెద్దన్న, రామాంజినేయులు, రామాంజినమ్మలకు జీవిత కాలం కఠిన కారాగార శిక్ష విస్తూ జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ తీర్పు చెప్పారు.

సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తా - రాష్ట్ర అధికారభాషా సంఘం అధ్యక్షులు విజయబాబు

విజయబాబు

లేపాక్షి, జనవరి 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు భాషాభివృద్ధికి సాహిత్య అభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందని అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు తెలిపారు. సోమవారం పర్యాటక కేంద్రమైన లేపాక్షి వసతి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం అనంత సాహిత్య వైభవం పేరుతో అనంతపురంలో సాహితీ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో సాహితీ సేవలను అందించిన కవులు, రచయితలను మరింత చైతన్యపరిచే విధంగా కృషి చేస్తామన్నారు. సాహిత్యంతో పాటు ప్రసార మాధ్యమానికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుం దన్నారు,. లేపాక్షి ఉత్సవాలు నిర్వహించే లేపాక్షి ఆలయ నిర్మాణానికి సహకరించిన రాజుల చరిత్ర, శిల్పుల ఔన్నత్యం, ఆనాటి సాహిత్యము తదితర వాటి గురించి తెలిచేయాల్సిన అవసరం వుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగు కవులు, రచయితలు, విమర్శకుల ఔన్యత్యాన్ని వారి వాంచలను అందరి దృష్టికి తీసుకరావడం జరు గుతుందన్నారు. అనంతపురంలో జరిగే అనంత సాహిత్య వైభవం సాహిత్య సదస్సుకు తెలుగు కవులు, రచయితలు, విమర్శ కులను ఆహ్వానించడం జరు గుతుందని ఆయన తెలియచేశారు. ఆయన వెంట తహశీల్దార్ బాబు, విఆర్ఓ రమేష్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు వున్నారు.

దీపికమ్మ, శాంతమ్మలను గెలిపించండి

- పల్లె సదస్సుల్లో మంత్రి పెద్దిరెడ్డి - దొంగ (చంద్ర)బాబు మాటలు నమ్మవద్దు
- ప్రారంభమైన పెద్దిరెడ్డి పర్యటన

ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

- ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

- ఎంపి అభ్యర్థి శాంతమ్మ

- హాజరైన మహిళలు

హిందూపురం, జనవరి 8 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో హిందూపురం శాసనసభ అభ్యర్థి కురుబ దీపికమ్మ, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మలను భారీ మెజార్టీతో గెలిపించాలని వైసిపి రాయలసీమ కో ఆర్డినేటర్, రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఆరు రోజుల పాటు పల్లె సదస్సు ల కోసం సోమవారం ఇక్కడికి విచ్చేశారు. తొలిరోజు హిందూపురం మండలం దక్షిణప్రాంత పంచాయతీలో సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారని ఆందుకే హిందూపురం ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులుగా మహిళలకే కేటాయించడం జరిగిందన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంను ముఖ్యమంత్రి జగన్ సాకారం చేసి సచివాలయ వ్యవస్థ ద్వారా అమల్లో తెచ్చారన్నారు.

మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రజలకే సంక్షేమాల లబ్దిని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలో మనదే అని గుర్తు చేశారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం సిఎం నెరవేర్చారన్నారు. 2014లో అసత్య హామీలతో చంద్రబాబు అధికారంలోకి వచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు మరోమారు దొం గబాబు చంద్రబాబు మోసం చేసేందుకు వస్తారన్నారు. ఇంటికో బైక్ ఇస్తా మని ఇలాంటివి ఎన్నో వాగ్దానాలు కూడా చేస్తారన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ ముస్లింలకు అన్ని పదవుల్లో అగ్ర స్థానం కేటాయించారన్నారు. బిసిల పార్టీ అని చెప్పుకునే టిడిపి కార్పోరే ట్ రాజకీయాలు అమలు చేస్తోందని ఆరోపించారు. సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వేణు మాట్లాడుతూ మీ ఇంటి అడబిడ్డగా మీ వద్దకు వచ్చాను, ఈ ఎన్నికల్లో మీ ఓటుతో నన్ను ఆశీర్వదించండి అని ప్రజలను కోరారు. ఎమ్మెలే్య, ఎంపి అభ్యర్థులుగా మహిళలకు సిఎం అవకాశం ఇచ్చినందున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మహిళల సత్తా చాటాలని పిలుపు నిచ్చారు. ఎంపి అభ్యర్థి శాంతమ్మ మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ ఫలాలను ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించారన్నారు. ఎంపిగా తనను గెలిపించి, మరోమారు ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకు ందామన్నారు. సమావేశంలో పలువురు ఇతర నాయకులు ప్రసంగించారు. కాగా తొలుత చౌళూరు అనంతరం తూముకుంట, గొల్లాపురం, సంతేబిద నూరు, కొటిపి, కిరికెర, బేవనహళ్లి పంచాయతీల్లో మంత్రి విస్తృతంగా పర్య టించి స్థానికంగా సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పరశీలకులు రెడ్డి ఈశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గని, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మధుమతిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, శ్రీరామరెడ్డి, కొటిపి హనుమ ంతరెడ్డి, మండల కన్వీనర్ రాము, ఆర్‌కె ఖలీల్, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ మహేంద్రరెడ్డి, ఎంపిపి రత్నమ్మ, కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫుల్లా, నాగరాజు, షాజియా, జెడ్‌పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల సమరానికి సిద్ధం కండి - క్యాడర్‌కు బాలయ్య దిశా నిర్దేశం

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న నాయకులు

బాలయ్య సమీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం, జనవరి 8 ప్రభాతవార్త

మరో మూడు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. పార్టీ శ్రేణులు ఎన్నికల సమరానికి సంసిద్ధులై వుండాలని స్థానిక ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక జెవిఎస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం హిందూపురం రూరల్ మండలంలోని పంచాయతీల వారిగా సమీక్షలను బాలయ్య నిర్వ హించారు. గత నెలలో చిలమత్తూరు, లేపాక్షి మండలాల పార్టీ సమీక్ష లను నిర్వహించిన విషయం తెలిసిందే. మండలంలోని 14 పంచాతీ యలకు వేర్వేరుగా పిలిపించి మాట్లాడారు. పార్టీ పరిస్థితి ఎలా వుంది, లోటుపాట్లు ఏమైనా వుంటే సరిద్దుకుని కార్యకర్తలు అందరిరిన కలు పుకుని పోవాలని సూచించారు. గెలిచేది మనమేనని, అందులో ఎలాంటి సం దేహం లేదని స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. వైసిపి ప్రభుత్వం విఫల మై, అవినీతి పెచ్చరిల్లిపోయిందని, అభివృద్ధి శూన్య మన్నారు. నాన్న ఎన్‌టి ఆర్ రాజకీయ ప్రవేశంతోనే బిసిలకు మొదటిసారి రాజ్యాధికారం వచ్చింద న్నారు. హిందూపురం ప్రాంతంలో విద్యాలయాలు, పట్టు పరిశ్రమలు ఇలా ఎన్నో ఆనాడే నాన్న అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సమీక్షల ముగింపులో బాలయ్యతో సెల్ఫీలు తీసుకునేందుకు కార్య కర్తలు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఎలు సురేంద్ర, శ్రీనివా సరావు, బాలాజీ, నాయకులు చిన్నారెడ్డి, రాము, అశ్వర్థరెడ్డి, అరుణా చల్‌రెడ్డి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ ఒక వరం - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

ఎమ్మెల్యే సిద్దారెడ్డిని ఘనంగా స్వాగతం పలుకుతున్న స్థానిక వైసిపి నాయకులు

నంబులపూలకుంట, జనవరి 8, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ప్రభుత్వం పెం చిన పెన్షన్ కానుకను సోమవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ పెన్షన్ కానుక అవ్వతాతలకు, వికలాంగులకు, వితంతువులకు ఒక వరమ న్నారు. నేడు మరో అడుగు ముందుకేసి ఇచ్చిన మాట ప్రకారం రూ.3వేల రూపా యలు పెన్షన్ అందజేడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా జగన న్న అధికారం చేపట్టిన నాటి నుండి వాలంటీర్ ద్వారా ప్రతి నెల 1వ తేది సూర్యోదయం కంటే ముందే పెన్షన్ లబ్దిదారుల ఇంటి వద్దకే అందజే యడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధి రెండు సమా నంగా అమలుపరుస్తూ దేశంలోనే రోల్‌మోడల్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దారన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా వాటికి పూర్తి భిన్న ంగా అభివృద్ధే లక్ష్యంగా జగనన్న అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతు న్నారన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే జగనన్నకు జనం తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపిలు, జెడ్పిటిసి లు, వైద్య సిబ్బంది,ప్రభుత్వ సిబ్బంది, వైఎస్ ఎంపిపి లు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, మండల కన్వీన ర్లు, జెసిఎస్ ఇన్‌చార్జ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్ర తి నిధులు, సోషల్ మీడగియా సోదరులు, పోలిం గ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారు లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు త